# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## పదివేలలోపు ర్యాంకర్లకు జేపీఎన్ సీఈలో ఫ్రీ అడ్మిషన్

- ఉచితంగా లాప్టాప్ హాస్టల్ వసతి కూడా
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదివిన వారికి అవకాశం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి, ఎప్సెట్‌లో పది వేలలోపు ర్యాంకు వచ్చిన ప్రతి విద్యార్థికి జెపిఎన్సీ కళాశాల చైర్మన్ రవికుమార్ ఉచితంగా ల్యాప్ టాప్‌తో పాటు అడ్మిషన్, హాస్టల్ సౌకర్యం కల్పించనున్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేర్పించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిష్ణాతులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు చదువుతో పాటు కల్చరల్ కార్యక్రమాలు, స్పోర్ట్స్ లాంటి వాటికి కళాశాలలో శిక్షణ ఇస్తారని, ఉన్నతంగా విద్యార్థులను అధ్యాపకులు -మిగతా4లో..



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## ముందస్తు వైద్య పరీక్షలు
# ఎంతో అవసరం

- కోర్టు హాల్‌లో వైద్య చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరం జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



రెండవ అదనపు కోర్ట్ హాల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూన్ 18 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో నూతన న్యాయస్థాన భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిను కోరారు. బుధవారం జిల్లా న్యాయస్థానం కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కార్ పార్కింగ్ షెడ్లు, రెండవ అదనపు కోర్టు హాల్, వైద్య చికిత్సా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్, ఇతర ప్రధాన న్యాయమూర్తులతో కలిసి జిల్లా సెషన్స్ జడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరమని, కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానానికి నూతన శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతకు తీసుకొని న్యాయస్థానంలో అవసరమున్న ఒక్కొక్క సమస్యలను పరిష్కరిస్తున్నందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ వారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోడానికి ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో -మిగతా4లో..




- వానకాలం నిధులు జమ
- 17సాయంత్రం వరకు 1,68,600 మంది రైతుల ఖాతాల్లో రూ.119,29,21095 జమ
- రోజూవారీగా కొనసాగుతున్న పంపిణీ కార్యక్రమం
- తీరనున్న ఎరువులు, విత్తనాల గోస
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త :** రైతు సంక్షే మానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా మరోవిడుత రైతు భరోసా నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం వరకు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకు వారి ఖాతాల్లో భరోసా నిధులు జమ అయ్యాయి. 2025-26 వానాకాలం సీజన్‌లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయం గా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### సర్కారుకు రైతుల కృతజ్ఞతలు..

రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025-26 సంవత్సరం వానాకాలం సీజన్‌కుగానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరానికి 12వేల రూ.ల చొప్పున వానాకాలం -మిగతా4లో..

### బ్యాంకర్లు, వ్యవసాయాధికారుల సమన్వయంతో..

రైతు సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకు వానకాలంలో జమ చేస్తున్న రైతు భరోసా నిధులే నిదర్శనం. వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోంది. రోజూవారీగా, మండలాల వారీగా నిధులు జమ అవుతున్నాయి. ఈనెల 17వరకు సాయంత్రం వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని 1,68,600 మంది రైతుల ఖాతాల్లో రూ.119,29, 21095 జమ అయ్యాయి. బుధవారం రైతులు వివరాలు రాత్రి వరకు అప్డేట్ అవుతాయి. **- బి వెంకటేశ్, జిల్లా వ్యవసాయ అధికారి, మహబూబ్‌నగర్**



**వానకాలం 2025-26 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 18న 10గంటల వరకు..**

| మండలం | రైతులు | నిధులు(రూ.) |
|---|---|---|
| అడ్డాకుల | 7,470 | 5,59,32,407 |
| భూత్పూర్ | 11,459 | 8,13,89,657 |
| సి.సి.కుంట | 8,234 | 6,48,23,239 |
| దేవరకద్ర | 12,175 | 8,36,82,065 |
| కౌకుంట్ల | 5,276 | 4,20,77,705 |
| మూసాపేట | 5,877 | 4,28,106 |
| బాలానగర్ | 11,260 | 7,50,7442 |
| జడ్చర్ల | 14,585 | 10,94,82,415 |
| మిడ్జిల్ | 10,230 | 8,83,862 |
| నవాబ్ పేట | 14,498 | 10,15,984 |
| రాజాపూర్ | 7,114 | 4,94,79,478 |
| గండీడ్ | 9,036 | 6,41,29,558 |
| హన్వాడ | 13,928 | 9,01,1886 |
| కోయిలకొండ | 16,514 | 11,56,28,883 |
| యం.నగర్ అర్బన్ | 3,533 | 01,19,39,530 |
| యం.నగర్ రూరల్ | 10,083 | 6,67,57,222 |
| మహమ్మదాబాద్ | 7,328 | 5,42,61,661 |

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం తగదు

**దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ కనెక్షన్లు ఇవ్వాలి : విద్యుత్ అధికారుల సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త:** ఇది రైతు ప్రభుత్వం.. రైతును రాజును చేయాలనే ప్రభుత్వ ఆలోచనలకనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు పని చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అధికారులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని డా.బీఆర్.అంబేద్కర్ సచివాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ అభివృద్ధి పనులపై సుధీర్ఘ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లైన్ల నిర్మాణం, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, విద్యుత్తు ఉప కేంద్రాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, పాత ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడం, పలు విద్యుత్తు ఉప కేంద్రాల్లో సామర్థ్యం పెంచడం, కొత్తగా విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. దరఖాస్తు చేసిన రైతులందరికీ విద్యుత్ లైన్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియంత్రికలను ఏర్పాటు చేసిలో, హై వోల్టేజ్ సమస్యలు లేకుండా రైతులకు నిరాంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని చెప్పారు. వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సబ్‌స్టేషన్‌లలో ఇబ్బందులు తలెత్తవద్దని, అవసరమైన చోట కొత్తగా సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యుత్ పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు ఎక్కడ అవసరం ఉన్నా అధికారులు వెంటనే బిగించాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, స్తంభాలు, వైర్లు, కొత్త లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని తదుపరి సమీక్ష నాటికి అధికారులంతా పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని చెప్పారు. అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొల్లాపూర్ పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాలో తరచు సమస్యలు తలెత్తుతున్నాయని, కరెంట్ కోతలు ఉన్నాయని, దీని వల్ల రోగులు ముఖ్యంగా డయాలసిస్ పేషంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు కొత్త విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మల్లేశ్వరంలో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అలీ, ఎస్.ఇ, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

## రైతులకు మళ్లీ బేడీలా..?

- లగచర్ల ఘటన మరువక ముందే రాజోళీ రైతులకు బేడీలు
- అలంపూర్ కోర్టుకు హాజరుపర్చిన పోలీసులు
- సోషల్ మీడియాలో ఫోటోలు,వీడియో వైరల్
- అత్యంత దుర్మార్గమైన చర్య : కేటీఆర్


**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్18, ప్రభాతవార్త:** లగచర్ల రైతులకు బేడీలు వేసిన ఘటన మరువక ముందే రాజోలి రైతులకు కూడా సంకెళ్లు వేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు రైతులకు బేడీలు వేసి తరలిస్తున్న దృశ్యాలు మీడియాకు చిక్కాయి. పోలీసుల తీరుపై ప్రజా సంఘాలు, మానవ హక్కుల సంఘాలు మండిపడుతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా ధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన 12మంది అన్నదాతలపై పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇవాళ రిమాండ్ ముగియడంతో.. వారిని మహబూబ్‌నగర్ కోర్టు నుంచి అలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకెళ్లారు. అయితే రాజోలి రైతులకు సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టులో హాజరు పరచడం.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. అన్నదాతలు నేరస్తులా అంటూ సోషల్ మీడియాలో రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపరచడాన్ని తప్పుబడుతున్నారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన 12మంది రైతులకు బెయిల్ మంజూరైంది. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ - మిగతా4లో..

**వార్త కథనానికి స్పందన**

## జ్వరం గోలీలూ లేకున్నా
# సమాచారం ఇవ్వరా..?

- ఇన్చార్జి, సిబ్బంది ఏం చేస్తున్నట్లు..?
- వెల్నెస్ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ డా. కృష్ణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త:** వెల్నెస్ సెంటర్‌లో పారాసిటమల్ టాబ్లెట్స్ లేకుంటే కూడా సమాచారం ఇవ్వరా.. ఫార్మసిస్టులు ఏం చేస్తున్నట్లు.. ఇన్చార్జి ఏం చేస్తున్నట్లు చెప్పాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. కృష్ణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ప్రధాన దబాఖానకు ఇటీవల వెల్నెస్ సెంటర్ను షిఫ్ట్ చేశారు. బుధవారం “వార్త“ తెలుగు జాతీయ దినపత్రికలో “ జ్వరం గోళీలు లేవు“ అనే కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టర్ దృష్టికి విషయం చేరడంతో వైద్య అధికారులను - మిగతా4లో..



వెల్నెస్ సెంటర్లో సిబ్బందితో వివరాలు ఆరా తీస్తున్న డీఎంహెచ్‌ఓ కృష్ణ

## ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలి

**నారాయణపేట, జూన్ 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం రోజు కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసి ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణం, ఇందిరమ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా తదితర పనులపై అధికారులతో సమీక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేసేలా ఏపీఎంలు పర్యవేక్షణ చేయాలన్నారు. మాట్లాడారు. పాఠశాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చదను చేసుకోవాలన్నారు. గ్రామాలలో పంచాయతి కార్యదర్శిలు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎంపీడీవోలు నిరంతరం పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని, వంటకు పామాయిల్ వినియోగించకుండా చూడాలని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ద్వారానే మధ్యాహ్న భోజనం వండేలా ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత (చేతులు శుభ్రంగా కడగటం) పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో జెడ్పి సీఈవో శైలేష్ కుమార్, డిఆర్డిఒ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఓలు, తదితరులు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## బోగస్ ధృవపత్రాలతో ఆసుపత్రులు నడిపితే క్రిమినల్ కేసులు

- ప్రైవేట్ ఆసుపత్రులపై కట్టుదిట్టమైన తనిఖీలు
- అనుమతుల్లేని స్కానింగ్ కేంద్రాలపై చర్యలు చేపట్టాలి
- ఆసుపత్రుల నిర్వహణపై సమగ్ర తనిఖీలు చేస్తాం
- వైద్య సేవల్లో పారదర్శకత, నిబంధనలు తప్పనిసరి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ ఆసుపత్రులు అనుమతులు కలిగి ఉండటంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన, వైద్యాధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు, ప్రోగ్రామ్ అధికారులు నూతన ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతుల నిర్వహణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. నూతన అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనలో ప్రైవేట్ ఆసుపత్రులు సరైన అనుమతులు, ధృవపత్రాలు కలిగి ఉన్నాయని అని కలెక్టర్ డిఎంహెచ్ఓను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ప్రైవేట్ ఆసుపత్రుల అనుమతులకై వచ్చిన ప్రతిపాదనల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొత్తగా మంజూరుపై వచ్చిన 21 ఆసుపత్రుల వారి ధృవపత్రాల పరిశీలించడం జరిగిందా అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా 72 ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్నాయని తెలిపారు. కొత్తగా నూతన ఆసుపత్రుల అనుమతుల కోసం 21 ప్రతిపాదనలు వచ్చాయని, డిఎం హెచ్ఓ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ 1994 చట్టం ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ప్రభుత్వ నియమ, నిబంధనలు అనుసరించాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్స్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. నూతనంగా అనుమతుల కోసం వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా ప్రతి ఆసుపత్రి సరైన అనుమతులు, ధృవీకరణ పత్రాలతో కూడి ఉందో లేదో పరిశీలించాలని ఆయన సూచించారు. ఆసుపత్రులలో బయో మెడికల్ వేస్టేజ్ పద్ధతులు పాటించడం, ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా ఉండేలా నిబంధనలను అనుసరించి ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పరిగణంలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలలో అనుమతి కాలపరిమితిని తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి, డయాగ్నొస్టిక్స్, స్కానింగ్ కేంద్రాల్లో చికిత్సకు, వైద్య పరీక్షలకు విధించే రుసుమును ప్రదర్శించాలన్నారు. లింగనిర్ధారణ చేయబోమని బోర్డులు ఏర్పాటు చేయాలని, అర్హత కలిగిన వైద్యులు, సాంకేతిక నిపుణులను మాత్రమే నియమించుకోవాలని, కన్సల్టేషన్ వైద్యుడిని రప్పించి వైద్యం అందిస్తే అఫిడవిట్ దాఖలు చేయాలని, స్కానింగ్ కేంద్రాల్లో పనిచేయని యంత్రాలు ఉంటే నివేదిక ఇవ్వాలని, రోగికి సంబంధించి శస్త్రచికిత్స వివరాలు, కేస్ షీట్లు, నివేధికలను 3 సంవత్సరాల వరకు భద్రపర్చాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియమం నిబంధనల ప్రకారం విధిగా అమలు జరిగేలా అందుకు అనుగుణంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యం అందించే వారికి తగిన విద్యార్హత ఉండాలని, బోగస్ ధ్రువపత్రాలతో కొనసాగితే క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. శస్త్రచికిత్సలకు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 1994, నిబంధనలు 1996ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేటు -మిగతా4లో..




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## ఈ నెల 26న జాబ్‌మేళా బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 18 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 26 వ తేదీన నిర్వహించనున్న అప్రెంటిస్, జాబ్ మేళా కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి నర్సింహులు, సిబ్బంది ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ అప్రెంటిస్, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థులకు ఈ అప్రెంటిస్, జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది కొండయ్య, హెచ్. శ్రీనివాస్, ఇస్మాయిల్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**ఉప్పునుంతల,జూన్ 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపిడిఓ మోహన్ లాల్ సూచించారు. బుధవారం మండలంలోని వెల్టూరు గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి వారి కళ నెరవేరిందని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ప్రజలు ఎంతో ఆనందంలో ఉన్నారని మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి అన్నారు. గతంలో ప్రభుత్వాలు హామీలకే పరిమితమైనవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ లాల్, మాజీ ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉమ శంకర్, వెంకటేష్, స్థానికులు గుండమోని శ్రీశైలం, గజ్జ సైదులు, గుద్దటి రాజమౌళి, జ్యోతి, జహంగీర్ బి.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


వెల్టూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోస్తున్న అధికారులు, నాయకులు

## ఈ రోడ్లకు మోక్షం లభించేనా..!

**శంకుస్థాపన చేసి నాలుగు నెలలైన ప్రారంభం కానీ బీటీ రోడ్డు పనులు**

**ఖిల్లా గణపురం. జూన్ 18 ప్రభాతవార్త:** బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా బీ టీ పనులు ప్రారంభించలేదని వర్షాకాలం వస్తే ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడతాయని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని అల్లమాయపల్లి నుండి మలికిమి యాన్ పల్లికి రెండు కిలోమీటర్ల మేర బీటీ రెన్యువల్ వేయడానికి 65 లక్షల రూపాయలతో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తుందని ఆలోచనతో ఫిబ్రవరి 2వ తేదీన ఆదరాబాదరాగా ఎమ్మెల్యే మెగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. బీటీ రెన్యువల్ పనులు శంకుస్థాపన చేసి నాలుగు నెలలు గడిచిపోతున్న ఇంతవరకు పనులు ప్రారంభించలేదని దీనికి తోడు ఇర్ల తండా సమీపంలో ప్రభుత్వ గోదాములు ఏర్పాటు చేయడంతో ఓవర్లోడుతో బియ్యం వరి ధాన్యంతో లారీలు రాకపోకలు జరుపుతున్నారు దీంతో రోడ్డంతా గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. బీటి రోడ్ అంతా ఇరుకైనది కావడం అలమాయపల్లి గ్రామం మధ్య నుండి వెళుతుండడంతో గ్రామస్తులతో పాటు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకుని వెంటనే బీ టి రెన్యువల్ పనులు ప్రారంభించాలని, బీటీ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలకు అనుకూలంగా తయారు చేయాలన్నారు.


నాలుగు నెలల క్రితం అధికారులు వేసిన శిలాఫలకం

## కస్తూర్బా గాంధీ పాఠశాలకు బీటి రోడ్డు వేయాలి

**అమరచింత జూన్ 18, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె శివారు గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయానికి బీటీ రోడ్డు వెయ్యాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, టి. రాఘవేంద్ర, డివైఎఫ్ఐ అమరచింత పట్టణ అధ్యక్షులు, చంటి డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రారంభం నుండి కస్తూర్బా బాలికల విద్యాలయానికి రహదారి లేక విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు బీటి రోడ్డు వేస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు బీటి రోడ్డు వేయలేదని అనేకమార్లు వినతిపత్రులు ఇచ్చిన ఫలితం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి స్పందించి పామిరెడ్డి పల్లె నుండి కస్తూర్బా బాలికల విద్యాలయం వరకు వీటి రోడ్డు వేయాలని వారు కోరారు. కస్తూర్బా బాలికల విద్యాలయం వరకు అధికారులు స్పందించకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాగర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

## ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నారాయణ పేట, జూన్ 18 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలోని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆర్ సంతోషి అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డా. ఆర్. సంతోషి మాట్లాడుతూ ఈ సీజన్లో వర్షాలు కురవడం వల్ల నీరు కలుషితం అయ్యే అవకాశాలుంటాయి. కలుషిత నీరు తాగడం వల్ల డయేరియా బారిన పడే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో నీటి కుళాయిలు ఉన్నచోట గుంతలు లేకుండా చూడటం పైప్ లైన్లు లీకేజీ లేకుండా చూడటం పరిసరాల పరిశుభ్రత ,తిను పదార్థాలు వేడివేడిగా తినడము, వండిన పదార్థాలను మూత పెట్టడము ,చేతులు పరిశుభ్ర పరుచుకోవడము మొదలైనటువంటివి జాగ్రత్తలు పాటించడం వల్ల డయేరియా రాకుండా నివారించగలుగుతామని చెప్పడం జరిగింది. ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సమాచారం అందించి ప్రతి గ్రామంలో ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రత నీరు కలుషితం కాకుండా చూడాలని నీటి ట్యాంకులను శుద్ధి చేయుట వంటి చర్యలు చేపట్టడం ఆదేశించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో,ఎంఈఓ, అంగన్వాడి సూపర్‌వైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

**జాతరలో పాల్గొన్న రాజ్‌కుమార్‌రెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు ఫౌండేషన్‌సభ్యులు,గ్రామస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కె.రాజ్‌కుమార్ రెడ్డి హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ నిర్వాహకులు డప్పు వాయిద్యాలు, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులతో పాటు ఫౌండే షన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకు మార్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకున్న రాజ్‌కుమార్‌రెడ్డి

# కార్పొరేట్ దోపిడీకి అండగా విద్యాశాఖ అధికారులు

**నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి**

**పాఠశాలలోనే యదేచ్ఛగా పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు**

**లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం**

**విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

**బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి, జూన్ 18 ప్రభాతవార్త :** చదువుల పేరుతో అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలను బిసి పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించారు. లక్షలు వసూలు చేస్తున్న ఫీజుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోనే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై బెల్టులు అమ్ముతున్నారని తెలిసి స్టోర్ రూమును సందర్శించగా వాస్తవంగానే స్టోర్ రూములో స్కూల్ యూనిఫామ్, టై, బెల్టులు ఉండటాన్ని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువును అక్కున చేర్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే, మరో పక్క నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు పేద ప్రజలకు విద్యను దూరం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాం, టై, బెల్టులు అమ్ముతున్నారని, సమాచారం విద్యాశాఖ అధికారులకు తెలిపినా ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు నారాయణ పాఠశాల నుంచి ఎంత ముడుపులు తీసుకున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారులకు బిసి పొలిటికల్ జేఏసీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అదేవిధంగా అవినీతి అధికారుల భరతం పట్టేందుకు కూడా ఏమాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. తక్షణమే నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని, లేదంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాచాల ఆగ్రహంతో ఎట్టకేలకు స్కూల్ యూనిఫాం నిలువ ఉంచిన గదిని విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


స్కూల్ యూనిఫామ్‌లను నిల్వ ఉంచిన గదిని పరిశీలిస్తున్న రాచాలా బృందం


స్కూల్ యూనిఫాం నిలువ ఉంచిన గదిని సీజ్ చేస్తున్న విద్యాశాఖ అధికారులు

## వ్యాధి గ్రస్తుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలి

**పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి :జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి,జూన్ 18 ప్రభాతవార్త :** జిల్లాలోని మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తులను వైద్య పరీక్షలు పూర్తి చేసి వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ఎన్‌సిడి., క్షయ వ్యాధి, గర్భిణుల ఏ న్‌సిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి విడత 5 ప్రాథమిక కేంద్రాల పరిధిలో నిర్వహించిన మధుమేహం హెచ్.బి. 1 వైద్య పరీక్షలు ఎంతమందికి నిర్వహించారు? వ్యక్తి వివరాలు, నివేదికలు ఆన్లైన్ యాప్‌లో నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో మధుమేహం వ్యాధిలక్షణాలు గుర్తించిన 19,300 మంది అందరికీ హెచ్‌బి 1 వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలు ఫోన్ నెంబర్‌తో సహా ప్రత్యేక యాప్‌లో పొందుపర్చాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని 594 మంది క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం యాప్ లో నమోదు చేయాలన్నారు. చాలా మంది గర్భిణులు ఏఎన్‌సి చెకప్‌కు ఎప్పుడు వెళ్లాలి, వైద్య పరీక్షలకు ఎప్పుడు వెళ్లాలి అనే విషయాలు తెలియడం లేదని అదేవిధంగా చిన్న పిల్లలకు ఏ టీకా ఎప్పుడు ఎక్కడ తీసుకోవాలో తల్లులకు తెలియడం లేదన్నారు. అందువల్ల గర్భిణీలు ఎప్పుడు ఏఎన్‌సికి చెకప్‌కు వెళ్లాలి, 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఏ టీకా ఎప్పుడూ వేయించాలి అనే వివరాలు పిల్లల తల్లులకు ప్రతినెల వారి మొబైల్‌కు సంక్షిప్త సమాచారం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారిని ఆదేశించారు. వారి పూర్తి వివరాలు ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాయని, ఆర్‌బిఎస్‌కె ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట చేసే వారికి ఇతర పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా.రామచంద్ర రావు, డా. పరిమళ, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి

**మక్తల్ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి హెచ్చరించారు. ఎక్తల్‌లోని 167 జాతీయ ప్రధాన రహదారి పై పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులు పెండింగ్లో ఉన్న ఈ ఛాలన్స్ కట్టాలని తెలిపారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించని వారిపై 18 కేసులు నమోదు చేసి రూ. 7545ల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై గారు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ముఖ్యంగా వాహనదారులు ప్రయాణించేటప్పుడు మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ లో, రాష్ డ్రైవింగ్లో వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వాహనాలు నడప రాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు అని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఆర్సి లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని వాహనాలకు నెంబర్ ప్లేట్లు కంపల్సరీ ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. దొంగతనాల నివారణకు చర్యలు మక్తల్ మండల కేంద్రంలో బస్టాండ్, బ్యాంకుల వద్ద, ఏటిఎంల దగ్గర, ప్రధాన చౌరస్తాలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దొంగతనాల నివారణకు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. మక్తల్‌లో ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా తిరుగుతున్న, కనిపించిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

**పెబ్బేరు, జూన్ 18 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పెబ్బేరు మండలం ముఖ్య నాయకులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిశా నిర్దేశం. చేశారు. వారి స్వగృహంలో పెబ్బేరు, మండల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సి నవ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ,గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితుల అడిగి తెలుసుకొని అనుసరించాల్సి న వ్యూహాలను వివరించారు. గ్రామాల నాయకులను, కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించా రు. ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం కృష్ణారెడ్డి, పెద్దింటి వెంకటేష్,దిలీప్‌రెడ్డి,జగన్నాథం నాయుడు, పృథ్వీనాథ్, ఎం.రాజశేర్, మాధవ్ రెడ్డి,సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాపర్ల. ఆనంద్, వడ్డే ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే రమేష్, పరమేశ్‌నాయి,చిట్యాల రాము, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజి మంత్రి నిరంజన్ రెడ్డి

## ప్రైవేట్ సంస్థలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

**తెలుగు రాష్ట్రాలలో అమలు చేయాలని డిమాండ్**

**ప్రైవేట్ సంస్థ అధికారుల లోపాయికారి**

**ఒప్పందంతో చట్టం నీరు గారుస్తుంది**

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్**



**నారాయణపేట ప్రతినిధి, జూన్ 17 ప్రభాతవార్త :** విద్యా హక్కు చట్టం, 2009 సంవత్సరంలో కేంద్రంలో అమలులోకి వచ్చింది. 2009 ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలని ఉద్దేశంతో 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం ప్రాథమిక హక్కు. కేంద్రంలో 2009 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన విద్యకు హక్కు చట్టన్ని ఉత్తర భారత దేశంలో బిజెపి మరియు బిజెపిపాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు అంటూ రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య హక్కు చట్టం అమలు విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని విచారణ వ్యక్తం చేశారు. నేడు ప్రభుత్వాలు బడిబాట గురుకులాలు అంటూన్నారు. వాటి సరియైన నిర్వహణలోపం వల్ల విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపివేస్తున్నారని అన్నారు. మన తెలుగు రాష్ట్రలలో విద్యకు చట్టాన్ని అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కానీ నేటికీ అమలు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థి చట్టం ద్వారా ప్రతి నిరుపేద బడుగు బలహీన వర్గాల బిడ్డకు ఉచిత విద్యను పొందే హక్కు ఉందన్నారు. పిల్లలు విద్య కోసం ఎటువంటి రుసుములు చెల్లించనవసరం లేదు. ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న సంఖ్యను బట్టి 25 సీట్లు పేద పిల్లలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అధికారులు వెంటనే ప్రైవేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి చట్టంపై పిల్లల తల్లిదండ్రులలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అధికారులు విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తారా లేదంటే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా తీర్చిదిద్దుతారో తెలుసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. బడులు ప్రారంభం అయ్యాయి ఇప్పటికే చాలా ఏళ్ల నుండి ఎదురుచూస్తున్నారు విద్యకు చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రైవేటు విద్యా సంస్థ మేనేజ్‌మెంట్‌లు గానీ రాష్ట్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు గాని మౌనం పాటించడం చాలా బాధాకరమన్నారు. మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పాయ్ పార్లమెంట్లో ఒక ప్రకటన చేశారు. విద్య వైద్యం న్యాయం ఉచితంగా అందించిన నాడు మరి ఏమి ఉచితంగా ఇచ్చే అవసరం లేదు అని అన్న మాటలు గుర్తు చేశారు. రైతులకు సాగు నీరు తాగునీరు అందిస్తే రైతే రాజు అవుతాడు. ఈ విద్యకు చట్టాన్ని అందిస్తే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మంచి పౌరుల తీర్చిదిద్దా పడతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విద్యకు చట్టంపై అధికారులకు ఆదేశాలు జారీ అమలు చేయాలని కోరారు.

## 12.80 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**ధన్వాడ ఎస్సై రాజశేఖర్**

**ధన్వాడ, జూన్ 18 ప్రభాతవార్త:** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోటూరు గ్రామంలో దాసరి కృష్ణయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇండ్ల నుండి పిడిఎస్ రైస్ సేకరించి తన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున టాస్కోఫ్ఫర్స్ ధన్వాడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 12.80 క్వింటాళ్ల పిడిఎస్ రైసు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కి తరలించి డిటి బి.భాస్కర్ పంచనామా అనంతరం దాసరి కృష్ణయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిలువ ఉంచిన అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.


పిడిఎస్ రైస్ పట్టుకున్న ఎస్సై

## పీయూకి పీసీఐ గుర్తింపు



పియు కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 18 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలోకాలేజ్ ఆఫ్ ఫార్మాసుటికల్ సైన్సెస్‌కి 2025, 26 విద్యా సంవత్సరానికి గాను బి ఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్స్‌లకు పీసీఐ (ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) గుర్తింపు వచ్చింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డా. రవికాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ళు ఇక్కడ ఉన్న సౌకర్యా లను బట్టి గుర్తింపు ఇస్తారని ప్రిన్సిపాల్ డా.రవికాంత్ తెలిపారు.

## విత్తనాల విక్రయాల వివరాలను నిత్యం పొందుపరచాలి

**ఉప్పునుంతల, జూన్ 18 ప్రభాతవార్త :** విత్తనాల షాపులో విక్రయించే ట్రేడర్స్ నిత్యం సరుకు వివరాలు బోర్డుపై పొందుపరచాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ తెలిపారు. బుధవారం మండలంలోని కంసాని పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర, సంతోష్ ట్రేడర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా ట్రేడర్స్‌కు నిత్యం స్టాక్ వివరాలు, రైతులకు బిల్లు విధిగా ఇవ్వాలని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్‌లను, స్టాక్ బోర్డులను రోజువారీగా పొందు పరచాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.


తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి రమేష్

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**దామరగిద్ద, జూన్ 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాడానికి బుధవారం ఎంపీడీవో సాయిలక్ష్మి భూమి పూజ చేశారు. అదేవిదంగా ఇందిరమ్మ ఇండ్ల పిడితో కలిసి ముగ్గు వేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి జగదీశ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రభాతవార్త) :** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ళు, పారిశుద్ధ్యం, ఉపాధి హామీపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజక వర్గంలోని మూడు మండలాలు తప్ప అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 6700 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 594 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గ్రౌండింగ్‌లో చాలా వెనకబడిపోయామని తెలిపారు. రేపు ఆయా మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలని, సమావేశంలో ఇల్లు గ్రౌండింగ్ చేసేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 400,600 వద రపు ఫీట్లలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, వెంటనే ముగ్గులు పోసి జియో ట్యాగింగ్ ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులను మండలంలోని మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించాలని సూచించారు. ఇల్లు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, హాజరైన వివిధ శాఖల అధికారులు

పూర్తి చేసేందుకు దశల వారీగా రూ.5 లక్షలు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని కేవలం ఇసుక రవాణ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రేపటి నుండి రోజువారీగా గ్రౌండింగ్ రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి :** గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక ఇంటింటికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువనీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిలువనీరు కుంటలు ఉంటే ఆయిల్ బాల్, గాంబియా చేపలు వదలాలని సూచించారు. హోటల్లో పనిచేసే వంటమనుషులకు ద్వారా పరీక్షలు చేయించాలన్నారు. హరిత వనోత్సవం గ్రామాల్లో మొక్కలు ఎక్కడ ఎక్కడ నాటనున్నారో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే 15 రోజుల్లో గుంతలు పూర్తి చేసి మొక్కలు నేయడం ప్రారంభించాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. గ్రామ రోడ్లకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్, చేయించాలన్నారు. నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలని, మొక్కలు నాటక ముందు నాటిన తర్వాత ఫోటోలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఈ రెండు స్కీమ్‌లు చాలా తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, గ్రామంలోని అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సిబ్బంది, గ్రామాలలోని భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ ఐ షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లోకి వస్తారని, గ్రామంలో ముందురోజు టామ్ టామ్ వేయించి భీమా చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జూన్‌లో రెన్యువల్ చేయించాలన్నారు. అంగన్వాడి భవనం మంజూరు అయిన గ్రామాల్లో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా రూ.12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి డీఆర్డిఒ ఉమాదేవి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డిపిఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎల్డియం శివకుమార్, అసిస్టెంట్ ఎల్డియం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ జూన్ 18, (ప్రభాతవార్త):** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తతతో మెలగాలంటూ ఆత్మకూర్ హెడ్ కానిస్టేబుల్ మన్యం రెడ్డి ఎస్సై అధికారి గుప్తా తదితరులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చిన సమయంలో ఎటువంటి సమాచారం అందించకూడదని అంతేకాకుండా సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతులలో మనసాక్షా ఏర్పడుతున్న విషయాన్ని గుర్తుంచుకొని తక్షణమే ఆత్మకూర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాల పట్ల జరుగుతున్న అవగాహన సదస్సు కార్యక్రమాలలో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతినిత్యం ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సురేందర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో అన్ని రకాల ఎమర్జెన్సీ ఆపరేషన్లు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 18 (ప్రభాతవార్త):** నారాయణపేట పట్టణ కేంద్ర సమీపంలో అప్పంపల్లి గ్రామం దగ్గరకు కొత్తగా గత కొన్ని రోజుల క్రితం మార్చిన నూతన ప్రభుత్వ జనరల్ దవఖానాలో అన్ని రకాల ఎమర్జెన్సీ ఆపరేషన్ చేస్తున్నట్లు దవఖాన సూపరింటెండెంట్ డా. రాంకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భిణి స్త్రీలకు, అత్యవసర ఆపరేషన్ అవసరమైన రోగులు చికిత్స పొందాల్సినవారు ఈ విషయాన్ని గమనించి సేవలు పొందవలసిందిగా కోరారు. ఇప్పటికే నూతన ప్రాంగణంలోని ఓపి, ఐపి సేవలు ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నూతన దవాఖాన ప్రాంగణం వరకు ఆర్టీసి బస్ ప్రయాణం అందుబాటులో ఉన్న విషయం గమనించగలరని కోరారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కరపత్రం విడుదల



యోగా దినోత్సవ కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 18 (ప్రభాతవార్త):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 21 జూన్ విజయవంతం చేయాలని సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ బుధవారం ఉదయం కరపత్రమును విడుదల చేస్తూ డా. మదన్ మోహన్ రెడ్డి సేవా భారతి ప్రతినిధి మాట్లాడుతూ యోగాను మన నిత్య జీవితంలో అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడుతూ శాంతిని నెలకొల్పేందుకు అంతర్జాతీయ యోగా దినోత్సవం 21 జూన్ అభినందన గార్డెన్ హైదరాబాద్ రోడ్ నారాయణపేట నందు ఉదయం 6 గం.ల నుండి 8 గంటల వరకు నిర్వహించబడును కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డా పర్ణిక రెడ్డి విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ డిఎంహెచ్ఓ. జయచంద్రమోహన్ పాల్గొంటున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సామూహిక యోగ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంనందు పతంజలి యోగ సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సేవా భారతి, ఆయుష్ వైద్యవిభాగం, విశ్వ మానవత సేవా సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు రాజేంద్రలాహోటీ, శివకుమార్, యశ్వంత్, సుదర్శన్, వెంకటేష్, డా.శ్యాకత్ రఘు, భాస్కర్‌రెడ్డి, యోగా ఇన్స్ట్రక్టర్లు నరసింహులు, బాల కృష్ణ,రజిత వైద్య విభాగం నుండి డా.వద్యకర్, డా. గీత, డా. జ్యోతి, మహిళా పతంజలి సభ్యులు రాణి లహోటి, శిరీష ,ఉమాదేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## నేడు నర్వకు మంత్రి వాకిటి శ్రీహరి రాక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**నర్వ, జూన్ 18 ప్రభాతవార్త :** నేడు మంత్రి శ్రీహరి నర్వ మండల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ బుధవారం ఏర్పాట్లను పోలీస్ సిబ్బంది, మండల నాయకులతో కలిసి పర్యవేక్షించారు. నర్వ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సభ నిర్వాహానకు స్థలాన్ని ఎంపిక చేశారు. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్థానిక నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు, నాయకులు మంత్రి శ్రీహరి పర్యటన విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. బందోబస్తుకు ఏర్పాట్లు చేయాలని ఎస్సై పి.రమేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శరణప్ప, సీపూర్ మాజీ ఎంపిటిసి సుధాకర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, గొల్ల అఖిలేష్ యాదవ్, సంజీవరెడ్డి, సుదర్శన్‌గౌడ్, నర్వటౌన్ అధ్యక్షుడు అంజి రెడ్డి, గొల్ల వెంకటేష్,నర్సింహా, బబ్లు, పరుశరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలతో బంగారు భవిష్యత్తు

**మక్తల్ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దాగి వున్న క్రీడా ప్రతిభను వెలికి తీసి వారి భవిష్యత్తును బంగారమయం చేసేందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడా పాఠశాలలను నిర్వహిస్తున్నదని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అనిల్ గౌడ్, విశ్రాంత పిఈటి బి. గోపాలం అన్నారు. మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం క్రీడా పాఠశాల మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి నాలుగో తరగతిలో ప్రవేశం కోసం విద్యార్థులు తరలిరాగా వారికి మొత్తం 9 క్రీడాంశాలలో సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగిందని వారన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల అనంతరం క్రీడా పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీడీలు విష్ణువర్ధన్, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, ఈశ్వర్, పీఈటీలు అమ్రేష్, రమేష్, దామోదర్, రాఘవేందర్, దీప, లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.



మండల స్థాయి పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

# మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

◆ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచండి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ◆ ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూన్ 18 ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల గొప్ప విజయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉపాధ్యాయులను అభినందించారు. బుధవారం వనపర్తి పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్‌ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్‌గోవర్ధన్‌తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సియంఓ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

# ఇందిరమ్మ ఇండ్లతో నేరవేరనున్న సొంతింటి కళ

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు

**కల్వకుర్తి, జూన్18 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లతో పేద వారి సొంతింటి కళ నేరవేరుతుందని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మొదటి విడతగా 17 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బుధవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు భూమి పూజ నిర్వహించి ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ళు నిర్మించుకోవాలని ఆయన లబ్ధిదారులకు చూయించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కేదార్నాథ్, గ్రామ కార్యదర్శి తిరుపతయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవి గౌడ్, నాప మల్లయ్య, ఎముక రవి, గుమ్మకొండ మహేందర్, మాజీ కోఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, డీలర్ గుమ్మకొండ రాములు, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ భీరయ్య, నాయకులు దొక్కా జంగయ్య, దొక్కా బాల్ రాజ్, మొక్తాల బాల్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్న దృశ్యం


# గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన

సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు అభినందనీయం : మక్తల్ నిర్వాహకులు రఘుప్రసన్న భట్

**మక్తల్ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలల అభివృద్ధికి ప్రణాళిక చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాననీ రఘుప్రసన్న భట్ తెలిపారు. రాష్ట్రంలో గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ మాత్యులు డా. వాకిటి శ్రీహరిల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అధికారులనుఆదేశించడం ఎంతో అభినందనీయమని అనాకులం గోకులం గోశాల మక్తల్ నిర్వాహకులు కొడంగల్ రఘుప్రసన్న భట్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రఘుప్రసన్న భట్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గోసంరక్షణకు సమగ్ర విధానాలను అవలంబించే విధంగా, ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సీఎం నియమించడం ఎంతో సంతోషం అన్నారు. పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులను కమిటీలో ఏర్పాటు చేయడం గోరక్షణకు ఒక అడుగు ముందుకు వేసినట్టు అనిపించింది అని రఘుప్రసన్న భట్ అన్నారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించి మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని అభిప్రాయపడ్డారు.

భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించడం మే ఇందు కు కారణమని రఘుప్రసన్న భట్ అన్నారు. భక్తితో గోసేవ చేస్తున్న కొద్ది మంది ముఖ్యమంత్రులలో మన రేవంత్ రెడ్డి ఒకరు ఉండటము అభినందనీయమన్నారు. ప్రతి గ్రామ గ్రామన గోశాలలను ఏర్పాటు చేస్తూ, ప్రకృతి వ్యవసాయం చేసే విదంగా ప్రతి రైతుకు అవగాహనా కలిగే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు రఘుప్రసన్న భట్ తెలిపారు.

# కంసానిపల్లిలో విద్యుత్‌ఘాతానికి యువకుడు మృతి







కంసానిపల్లిలో విద్యుత్ లైన్‌పై మృతి చెంది వేలాడుతున్న మదనాగుల శేఖర్



ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ ఎదట బాధితుల ఆందోళన

**ఉప్పునుంతల, జూన్ 18 ప్రభాతవార్త:** మండలంలోని కంసానిపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం రైతు వేదిక సమీపంలో విద్యుత్తు లైన్ సరి చేస్తుండగా 11 కెవి విద్యుత్ లైన్ తగిలి యువకుడు మృతి చెందాడు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన మదనాగుల శేఖర్ (27) అనే యువకుడు విద్యుత్ శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో సంబంధిత శాఖ అధికారి తాత్కాలిక ఉద్యోగితో సరిచేస్తుండగా దురదృష్టవశాత్తు 11 కెవి విద్యుత్తు సరఫరాకు గురై మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, ఎస్సై వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతునికి 3 సంవత్సరాల కుమారుడు, భార్య లావణ్య అమె ప్రస్తుతం 7 నెలల గర్భవతి. మృతుడు గతంలో హైద్రాబాద్‌లో ఉండేవారని, ఇటీవల స్వగ్రామం ఉప్పునుంతలకు వచ్చి విద్యుత్ శాఖలో తాత్కాలికమైన ఉద్యోగిగా పనిచేస్తూ గ్రామస్తులకు సహకరించే యువకుడని, దురదృష్టవశాత్తు ఈ సంఘటన చోటు చేసుకోవడం పట్ల గ్రాంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ విద్యుత్ ఉన్నత అధికారులు వచ్చేంతవరకు మృతదేహాన్ని స్తంభం పైనుంచి కిందకి దింపే ప్రసక్తి లేదని మృతుని కుటుంబ సభ్యులు, ఉప్పునుంతల గ్రామస్తులు పట్టుబట్టారు. కొంతసేపు తీవ్ర గందరగోళం కొనసాగింది. గతంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తూ మృతి చెందిన కుటుంబానికి విద్యుత్ అధికారులు న్యాయం చేయలేదని, ప్రస్తుతం న్యాయం చేస్తారని మాకు నమ్మకం లేదని గ్రామస్తులు ఆందోళన దిగారు. అనంతరం మండల కేంద్రమైన ఉప్పునుంతల సబ్ స్టేషన్ ముందు ఉప్పునుంతల అచ్చంపేట ప్రధాన రహదారిలో మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. తదుపరి కుటుంబ సభ్యులు చివరకు ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌లో విద్యుత్ అధికారులు, పోలీసులు కుటుంబ సభ్యులతో చర్చలు సాయంత్రం వరకు కొనసాగాయి. అయినప్పటికీ సమస్య అదే విధంగా ఉండడంతో బాధితులు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసేంతవరకు వదిలే ప్రసక్తి లేదని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కొనసాగింది. రాత్రి 7 గంటల వరకు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంకా పరిస్థితి కొలిక్కి రాలేదు.

## ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

◆ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖల మంత్రి డా. వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో చేపడుతున్న 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖల మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన ఆసుపత్రి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.55 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణంపూర్తయితే ఈప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో ఏమాత్రం రాజీ పడకుండానాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలన్నారు. మంత్రి వెంట మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, నాయకులు కోళ్ల వెంకటేష్, రవికుమార్, ఆనంద్ గౌడ్, రాయికోడ్ ఆనంద్, లక్ష్మణ్,బోయవెంకటేష్,అడ్వకేట్ శ్రీనివాస్, నీలప్ప, శివరామిరెడ్డి, గద్వాల్ రవి, నాగరాజు, కల్లూరు గోవర్ధన్ పాల్గొన్నారు.

## డీఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

**నారాయణపేట టౌన్, జూన్18 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారితో మాట్లాడుతూ ఎనిమిది నెలలకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, 11నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందన లేదన్నారు. అప్పులు చేసి మధ్యాహ్న భోజన పథకం పెట్టుబడి పెట్టుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులు గౌరవ వేతనాలు వెంటనే అందించాలని అన్నారు. నిర్లక్ష్యం చేసే డిఈఓకార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు ఉన్నారు.

## స్టాప్ డయేరియాపై అవగాహన

**దామరగిద్ద, జూన్18 ప్రభాతవార్త:** బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో స్టాప్ డయేరియా (నీళ్ల విరేచనాలు) కార్యక్రమము అమలులో భాగంగా మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక వైద్యాధికారి డా. సుదేష్ణతో పాటు క్రిష్ణారెడ్డి మండల విద్యాధికారి, రూపాదేవి అంగన్ వాడి సూపర్వైజర్ గారు ఖిస్థానిక సిహెచ్ఓ పి.నారాయణ,వెంకటేశ్ హెల్త్ సుప్రవైజర్,అంగన్వాడి టీచర్లు, ఇతర అధికార్లు పాల్గొన్నారు. జూన్ 16వ తేదీనుండి జూలై 31వతేది వరకు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఇంటింటికి మండలములోని అన్ని గ్రామాలలో తిరిగి మండల మొత్తములో గల 5252 మంది 5 సం.ల లోపల వయస్సు గల పిల్లలఇండ్లలో ఓఆర్ఎస్ పాకెట్లుజింక్ టాబ్లెట్లు ఇస్తారు. పాఠశాలలో చేతులు పరిశుభ్రముగా కడుగుకొనె పద్దతు లు ప్రదర్శించి తెలియజేస్తారు. ఈ విధముగా నీళ్ళ విరోచనముల వలన 5సం॥ లోపల వయస్సు గల పిల్లల మరణాలను అరికట్టవచ్చును.

## ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్

**దామరగిద్ద, జూన్18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని ఉడ్మలగిద్ద గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. పాఠశాలలో పెయింటింగ్ పనులు చేయించేందుకు సహకరించాలనిపాఠశాల నిర్వాహకులు రాజ్ కుమార్‌రెడ్డిని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవ్, ఉపాధ్యాయులు చెన్నప్ప, వెంకటప్ప, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంతుముదిరాజ్,నర్సింహానాయుడు, శివరాజ్, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, సిబ్బందితో పాటు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు

**నారాయణపేట టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని అంజన గార్డెన్స్‌లో పిఆర్‌టియు నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల వారిగా ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

**భూత్పూర్,జూన్ 18,ప్రభాతవార్త:** తాగుబోతు భర్తతో విసిగి వేసారి మనస్థాపానికి గురైన ఓ వివాహిత మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం భూత్పూర్ పరిధిలోని పెద్దతండాలో చోటుచేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేర్ కథనం ప్రకారం అడ్డాకుల మండలం తిమ్మాయపల్లి తండాకు చెందిన బుజ్జిబాయి(38)కి భూత్పూర్ మండలం పెద్దతండాకు చెందిన ఉడిత్యావత్ రవినాయక్‌తో ఇరవై ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీరికి ముగ్గురు ఆడసంతానం. అయితే కొన్ని రోజులు వీరి కాపురం సజావుగా సాగినప్పటికి గడిచిన కొన్ని నెలలుగా రవినాయక్ తరచు తాగి వచ్చి భార్య బుజ్జిబాయిని హింసించేవాడు. ముగ్గురు ఆడపిల్లలు తాగడం మానుకోమని బుజిబాయి పలుమార్లు భర్తకు హితవు చెప్పినప్పటికి వినకుండా యథాతథంగా తాగుతూభార్య బుజ్జిబాయిని హింసించేవాడు. మనస్థాపానికి గురైన బుజ్జిబాయి బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేనిదితన చీర కొంగుతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతురాలి తండ్రి కొడావత్ హరియా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితంగా అందించాలి

**ఇటిక్యాల, జూన్ 18 ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల లో అన్ని రకాల వైద్య సేవలు వివిధ రకాల పరీక్షలు అలాగే గర్భిణీ స్త్రీలకు అందే సేవలను పూర్తిస్థాయిలో అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్డియో వెస్కులర్ హెల్త్ ఆఫీసర్ డా. అబ్దుల్ వాసే డాక్టర్లకు సిబ్బందికి ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్డియో వెస్కులర్ హెల్త్ ఆఫీసర్ అబ్దుల్ వాసే ప్రోగ్రాం ఆఫీసర్ డా. సంధ్య కిరణ్‌మై సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేసి ప్రతి నెల జరుగుతున్న వైద్య సేవల వివరాలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ లో ఎంతవరకు పూర్తి చేశారో పరిశీలించారు. షుగర్ పేషంట్లకు తీయాల్సిన శాంపుల్ ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి, ఇతర పలు రకాల పరీక్షలు కచ్చితంగా చేయించాలని ఆదేశించారు. ఫాల్ అప్ అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అబ్ నార్మల్ ఉన్న వారిని జిల్లా ఎన్సీ డి క్లినిక్‌కు పంపాలని సూచించారు. అదేవిధంగా ఆఫ్ లైన్ స్క్రీనింగ్ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాధిక, జిల్లా ఎన్‌సిడి సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, డబ్ల్యూహెచ్ఓ, ఎస్‌టి ఎస్.రమేష్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఎంపీహెచ్ఓ శేఖర్, సూపర్‌వైజర్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి ఇతర ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రికి వీధి దీపాలు లేక ఇక్కట్లు




ఆస్పత్రి ఎదుట విద్యుత్ దీపాలు లేక చీకట్లో కూర్చున్న పేషెంట్లు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 18 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం అప్పంపల్లి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ఆస్పత్రి ముందు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయమని ప్రజలు అభ్యర్థన చేస్తున్నారు. అప్పంపల్లి మెయిన్ రోడ్డు నుండి ఆసుపత్రి వరకు వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు చాలాఇబ్బందిగా ఉంటుందని స్థానికులు తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు వలన రాత్రి వేళల్లో రోగులు, వారి బంధువులు, ఆస్పత్రి సిబ్బందికి ఆస్పత్రికి రాకపోకలు సాగించడం సులభమవుతుందని వెలుతురు లేకపోతే, దొంగతనాలు, దాడులు వంటి నేరాలు జరిగే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో ఆస్పత్రి పరిసరాలు వెలుతురుతో నిండితే, అది రోగులకు, సిబ్బందికి ప్రశాంతమైన,అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది ఈ సమస్యను పరిష్కరించ డానికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఆస్పత్రి ముందు నుండి అప్పంపల్లి మెయిన్ రోడ్డు వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఆస్పత్రికి వచ్చే ప్రజలు కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**వెల్దండ, జూన్ 18 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వావిళ్ళ కృష్ణయ్యహైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట, జూన్18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోనీ బ్యాంకులు, ఎటిఎంల వద్ద, బస్టాండ్‌లో, ప్రధాన రద్దీ గల చౌరస్తాలలో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో పోలీస్ కానిస్టేబుల్స్ రవికు మార్, హనుమంతులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలి పారు. ప్రజలు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తమ విలువైన బంగారు వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని, బ్యాంకుల వద్ద, ఏటిఎంల దగ్గర లావాదేవీలు జరపడానికి వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మీకు ఎవరైనా తెలియని అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలు వినరాదని, తినుబండారాలుఇచ్చిన తీసుకోరాదని ముఖ్యంగా డబ్బులు డ్రా చేసుకొని వెళ్లే సమయంలో నిర్లక్ష్యం వహించరాదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## నేడు పండుగలా ఇండ్ల పట్టాల పంపిణీ

**నర్వ, జూన్ 18 ప్రభాతవార్త :** నర్వ మండల పరిధిలోని 19 గ్రామాలకు మరికల్ మండలంలోని 5 మొత్తం 24 గ్రామాల లబ్ధిదారులకు నర్వ మండల కేందంలో గురువారం ఉదయం 10:00 గంటలకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాబివృద్ధి, మత్స్య,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ పేదోడి సోంతింటి కలను నెరవేర్చుదానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన లబ్ధిదారులకుఇండ్ల పట్టాలతో పాటుమరికల్ మండలంలోని చిత్తనూర్, కన్మనూర్, జిన్నా రం, ఎక్లాస్ పూర్, గ్రామాల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడ అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని యం. రవీందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్వ మండల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఏకకాలంలో 157 మందికిపైగా ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేయనున్నారు.పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయా గ్రామాల లబ్ధిదారులు సకాలంలో రావాలని సూచించారు. ఉదయం 9 గం.లకు నర్వ మండల కేంద్రం లోని బయటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం అనంతరం.ఆంజనేయస్వామి దేవాలయం నుండి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వరకు బారీర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.కనుక జిల్లాకాంగ్రెస్ నాయకులు, నర్వ, మరికల్ మండలాల కాంగ్రెస్ నాయకులు,అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎస్సి,ఎస్టీ,బిసి మైనారిటీ,మహిళ,కిసాన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లన్నారు.యొక్క కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శరణప్ప, సీపూర్ మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, గొల్ల అఖిలేష్ యాదవ్, సంజీవ రెడ్డి, సుదర్శన్‌గౌడ్, నర్వ టౌన్ అధ్యక్షుడు అంజిరెడ్డి, గొల్లవెంకటేష్, నర్సింహా, బబ్లు, పరుశరామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

◆ తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

◆ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ప్రదీప్ కుమార్

**నారాయణపేట టౌన్, జూన్ 18 (ప్రభాతవార్త):** భారతదేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో అభి వృద్ధి పథంలో ముందుకు సాగుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ప్రదీప్ కుమార్, రాష్ట్ర నాయకులు నిదిదేత రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిపై బుధవారం నారాయణపేట పట్టణంలో ఒ ఫంక్షన్ హాల్‌లో కార్య శాల కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన పత్రిక సమా వేశంలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృ ద్ధిలో వేగంగా ముందుకు సాగుతుందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి కాలం, పేదరిక నిర్మూలన అయిందన్నారు.నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం నాల్గవ ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరిగిం దన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో శాంతిభద్రతలతో పాటు దేశ రక్షణ కోసం ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర దేశాలతో శత్రుత్వం పెంచుకోకుండా మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించి ఆదర్శం గా నిలిపారన్నారు. నరేంద్ర మోడీ పాలన స్వర్ణ యుగం, రామరాజ్యం అన్నారు. ధర్మం నాలుగు పాదాల మీద నడిపించిన రాజ్యం ఏదైనా ఉందంటే నరేంద్ర మోడీ పాలనే అన్నారు. భారతదేశం అప్పు ఇచ్చే దేశంగా ఎదిగిందని అన్నారు. పీఎం కిసాన్ పథకం కింద రైతులకు సంవత్సరంలో రెండు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. 60 సంవత్సరాల పాలనలో రైతులకు ఆర్థిక సాయం అందించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అవినీతి లేకుండా పాలన కొనసాగించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. రైల్వే, హెల్త్ శాఖలను అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు ఉన్నతమైన స్థితిలో ఉండాలని 33 చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించిన ఏకైక పార్టీ బిజెపి అన్నారు. తెలంగాణలోగతంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు.వచ్చేవి ఏ ఎన్నికైనా పార్టీ అభ్యర్థి గెలిచి లక్ష్యంగా పనిచేస్తూ తెలంగాణలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటో ఎగ్జిబి షన్ నిర్వహించి జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు. మైదానంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగరావు నామాజీ, కొండయ్య, పడాకుల శ్రీనివాస్, రఘురామయ్యగౌడ్, రఘువీర్ యాదవ్ తోబాటు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**గండీడ్ జూన్ 18 (ప్రభాతవార్త):** విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిన సంఘటన గండీడ్ మండలం బల్సుగుండ్ గ్రామ శివా రులో బుధవారం జరిగింది.గేదె యజమాని మల్లేపల్లి జైపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ వ్యవసాయ పొలం లో గేదెను మేపుతుండగా విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిందని, సుమారు 50 వేల రూపాయల నష్టం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



**ధన్వాడ, జూన్ 18 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను విద్యాల య ప్రిన్సిపల్ ఉమాదేవి అధ్యక్షులు రాజ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా,సమస్యలను దశలవారీగా పరిష్కరించే దుకు కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. అంతకుముందు ప్రిన్సిపల్, అధ్యాపకులు రాజ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కురు మనిమాల, రమేష్ గౌడ్,రామాంజనేయులు, ప్రసాద్,చంద్రశేఖర్, రాములగౌడ్, రాజ్ కుమార్,అఖిల్, సంతోష్,నరేష్, కురుమూర్తి, రామకృష్ణ, సవిత, సీమ, ఫౌండేషన్ సభ్యులు గద్దలరమేష్,వెంకన్న,స్వామి, సతీష్, వెంకటయ్య, ముదిరాజ్, నర్సింహులు, ఎం.శ్రీనివాస్, ఎం.సంతోష్, నందకుమార్, వై.సంతోష్, సిబ్బందితో పాటు పదులాది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

◆ ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి డా. బి.ఆర్ అంబేద్కర్

◆ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి, జూన్ 18 ప్రభాతవార్త:** వనపంర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంటే పల్లి రాములు, ధర్మారెడ్డి, రాఘవరెడ్డి, రాజమూరి రాజు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విగ్రహ దాత ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి,విశిష్ట అతిథిగా వనపర్తి నియో జకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డా.జిల్లెల ఆదిత్యరెడ్డి పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. విగ్రహానికి చిన్నారెడ్డి గజమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంటరాని తన నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డా.బి.ఆర్ అంబేద్కర్అని అన్నారు. మెంటే పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడానికి 2018లో నేను విగ్రహం ఇప్పిస్తే నేడు ఆవిష్కరణకు జీవం పోసుకున్నదని అన్నారు.అంబేద్కర్ ఎంతో శ్రమించి కష్టపడి ప్రపంచంలోనే ఉన్నత స్థానాలకు ఎదిగారని, నేటి విద్యా ర్థులు నేను ఎందుకు చదువుకోవద్దు శ్రద్ధతో చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహాన్ని స్కూల్ ముందు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో నలుగురిని రాష్ట్ర మంత్రులుగా, ఒక స్పీకర్ గా సామాజిక వర్గానికి అవకాశం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు. అనంతరం ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో కుల,మత, సామాజిక ఆర్థిక అంశాలను రూపుమాపడానికి అంబేద్కర్ కృషి చేశారని, అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని అన్నారు. బిజెపి ప్రభుత్వ మంత్రి అమిత్ షా నిండు లోక్ సభలో అంబేద్కర్ ను అవమానించారని అంబేద్కర్ లేకుంటే మీకు ఆ పదవులు దక్కేవి కాదని విమర్శించారు. గ్రామంలో గల ప్రజలు తమ పిల్లల్ని మంచి చదువులు చదివించాలని, సమాజంలో చదువు చాలాముఖ్యమని ఉన్నతంగా చదువు కుంటే వ్యక్తిగా నీకు గుర్తింపు కూడా దక్కుతుందని అన్నా రు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్లజనార్ధన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దళిత నాయ కులు సతీష్ మాదిగ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్య క్షుడు జానకి రాముడు,మెంటే పల్లె గ్రామ మాజీ సర్పంచ్‌లు దేవన్న, రామకృష్ణ,బారయ్య, మాజీ ఉప సర్పంచ్ హను మంతు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్నయాదవ్,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్,రాగి వేణు,సహదేవుడు,గోవింద్, గంధం నాగ రాజు,వెల్టూర్ మహేష్,కిరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,మెంటే పల్లె అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులాలు, వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్18, ప్రభాతవార్త :** ఎస్‌సి., ఎస్‌టి., బి.సి,మైనార్టీ.గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిలు పరిశుభ్రంగా ఉంచడం తో పాటు విద్యార్థినీ,విద్యార్థులు చదువుకునేందుకు అనువైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వి.సి. సమా వేశ మందిరంలో ఎస్‌సి.,ఎస్‌టి.,బిసి, మైనార్టీ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల అర్‌సిఓలు,డిసిఓలు, ఎంఈఓలతో సమావేశంనిర్వహించి విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్, పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫాం పంపిణీ, రిపేర్ పనులు సమీక్షించారు. ఈ సమావేశానికి వెబెక్స్ ద్వారా గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్, సంక్షేమ వసతి గృహ లవార్డెన్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ ఎంత మందికి అందజేశారని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలల్లో పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు,యూనిఫాంలు పంపిణీ అయినట్లు,మిగతా పాఠశాలల్లో టెక్స్ట్ బుక్ అందా యని, యూనిఫాం లు అంద లేదని కలెక్టర్ కు తెలిపారు. యూనిఫాంలు త్వరిత గతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి అందచేయాలని డిఆర్‌డిఓను ఆదేశించారు. యూని ఫాంలు కుట్టుట క్వాలిటీ తో చేయాలని సూచించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంకా ఎంత మంది హాజరు కావలసివుందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కళాశాల, పాఠశాలలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకుల పాఠశాలల, ప్రిన్సి పాల్‌లు ఫోన్ చేసి విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ఫోన్ ద్వారా మెసేజ్ కూడా పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతిలో చేరే విద్యార్థులు ఎంత వరకు చదవగలుగుతు న్నారో పరిశీలించాలని, వారికి తెలుగు, ఇంగ్లీష్, హిందీలో చదవడం, రాయడం రావాలని. అలాగే వారికి గుణింతాలు, వర్ణమాల వంటివి కొన్ని రోజులపాటు వారికి నేర్పించేలా, ముఖ్యంగా నోట్ బుక్‌లో విద్యార్థులు ఏరోజు తేదిని ఆ రోజు వేసి రాసేలా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని, పాడైపోయిన కూరగాయలు, గుడ్లు వంటివి తీసుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రిన్సిపల్స్‌ను కలెక్టర్ ఆదేశించారు. బాలికల క్యాంపస్‌లో ఎక్కడ చీకటి లేకుండా లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని. ఆహారం వండిన తర్వాత రుచి చూడాలని, రిజిస్టర్లో రోజు వారిగా నమోదు చేయాలని. మెడికల్, హెల్త్ చెకప్స్ చేయడానికి డాక్టర్స్ వచ్చినప్పుడు ప్రతి విద్యార్థికి వేరు వేరుగా ఫైల్స్‌ను ఉపయోగించాలని, విద్యార్థుల హెల్త్‌చెకప్‌కి సంబంధించిన వివరాలను ఆ రెసిడె న్షియల్ పాఠశాలల్లో ప్రిన్సిపల్ వద్ద అందుబాటులో ఉండా లని అన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025,26 సంవత్సరానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అనే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డీఈవో ప్రవీణ్ కుమార్, డిఅర్‌డిఓ నరసింహులు, మైనార్టీ సంక్షేమ అధికారి శంకరా చారి, బిసిఅభివృద్ధి అధికారిణి ఇందిర,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, ఎస్‌సి.అభివృద్ధి అధికారిణి డి.సునీత, సిఎంఓ బాలు యాదవ్, ఏఎంఓ డి. శ్రీనివాస్, ఎంఈవోలు, గురుకుల పాఠశాలల అర్‌సిఓలు డిసిఓలు ప్రిన్సిపల్స్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్వ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అవార్డు

**కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా అందజేత**



విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

**నర్వ, జూన్ 18 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రం లో పిఆర్‌టియు నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం లో నర్వ మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ విద్యార్థులు టి.ప్రవళిక,కే.శివలీల, మైత్రి, తేజస్వినిలు ప్రతిభపురస్కార అవార్డును అందుకోవడం జరి గిందని నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మధుసూధన్ తెలిపారు.ఈ యొక్క పురస్కారాలను నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి పాఠశాలలో మొదటిర్యాంకు,రెండవ ర్యాంకులను సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ యొక్క ప్రతిభ పురస్కార అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నా రు.ఈ అవార్డును ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగావిద్యార్థులు అందుకున్నారు.ఈ కార్యక్రమాని కి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా విద్యాధికారి గోవింద రాజులు హాజరైవిద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాం క్షించారు.ఇట్టి పురస్కారాలు వారితో పాటు మిగతా విద్యా ర్థులకు కూడా ఎంతో స్ఫూర్తినిచ్చి చదువులో ముందుండేలా ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. కార్య క్రమంలో నర్వ మండలవిద్యాధికారి రాంరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు మధు సూదన్,గణిత ఉపాధ్యా యులు మల్లేష్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు సూరం వెంకటేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, సదన్ రావు,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి : ప్రజాసంఘాలు నాయకుల డిమాండ్



ప్రజాసంఘాల నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**ఇటిక్యాల,జూన్ 18 ప్రభాతవార్త:** అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీఏర్పాటు చేయరాదని పంట భూములు నాశనం ఇక్కడ ఏర్పాటు చేయరాదని పోరాడుతున్న రైతులపై కొన్ని రోజుల క్రితం పోలీసులు దాడి చేయగా పలువురికి గాయాలు తగిలిన ఘటనలు ఉన్నాయి. ఈ ఘటనపై నిజనిర్ధారణ కమిటీగా పెద్ద ధన్వాడ గ్రామానికి బుధవారం పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లా నాయకులు ప్రొ॥ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణరావు. ప్రధాన కార్యదర్శి ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సుభాన్, ప్రధాన కార్యదర్శి జక్కాబాలయ్య, సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ, వెంకటేష్‌లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో అల్లం పూర్ సిఐ రవిబాబు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులతో కలిసి వారిని అదుపులోకి తీసుకొని ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘా ల నాయకులు మాట్లాడుతూ కంపెనీ పెట్టవద్దని వ్యతి రేకంగా పోరాడిన రైతులను అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని మేధా వులు ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించాలన్నా రు. తెలంగాణలోని గత ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా నిర్బంధాలు పునరావతం అవుతున్నాయని కానీ పౌరుల హక్కులను నిలబెడతామని ప్రజాస్వామ్యం పునరు ద్ధరిస్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు గాలి మూటలుగా మిగిలిపోయాయన్నారు.పచ్చని పంట పొలాలు విషపూరి తమైన విష పదార్థాలను వాయి కాలుష్యం ఏర్పడే కంపెనీల ను ఏర్పాటు చేయరాదని ప్రభుత్వం నిబంధనలు పాటించ కుండా నిర్బంధంగా రైతుల భూములను లాక్కుంటుందని పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణలో చిత్తనూరు ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసే కంపెనీలను రద్దు చేసు కోవాలని రైతులపై అలాగే మహిళపై దాడులు జరిగాయని ఇందులో ప్రమేయం ఉన్న వారిని పై కఠినంగా శిక్షించాలని రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతులను పరామర్శించడానికి నిజ నిర్ధారణ కమిటీగా వెళ్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడానికి వారు తీవ్రంగా తప్పుపట్టారు.

## రైతు ఖాతాల్లో భరోసా..

మొదటి పేజీ తరువాయి భాగం..

2025 సీజన్‌కు రూ.6వేల చొప్పున రైతుభరోసా నిధులు రైతుల ఖాతా ల్లో జమ చేయడం జరుగుతుం ది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 18న ఉదయం 10 గంటల వరకు 1,68,600 మంది రైతుల కు 119 కోట్ల 29 లక్షల21వేల95 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యా యని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు.

**మండలాల వారీగా పంపిణీ ఇలా.. :** మహబూబ్‌నగర్ జిల్లాలో వానాకాలం 2025-26కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయ వంతంగా కొనసాగుతోంది. మొత్తం 17 మండలాల నుంచి 2,54,059 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించ బడ్డారు. ఇందుకోసం రూ.255 కోట్ల 48 లక్షల 92,446 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 184 కోట్ల 34లక్షల 993 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,68,600 మంది రైతులకు రూ.119, 29, 21,095 నిధులు విజయవంతంగా జమయ్యాయి.

ఇలా మండలాల వారీగా రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ అవుతున్నాయి. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జ్వరం గోలీలూ లేకున్నా సమాచారం ఇవ్వరా..?

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆదేశించారు.ఈ మేరకు డీఎంహెచ్‌ఓ డా. కృష్ణ ఆధ్వర్యంలో వెల్నెస్ సెంటర్‌ను బుధవారం తనిఖీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల పనితీరుపై ఆరా తీశారు. మందులు సక్రమంగా లేవని సిబ్బంది విధులకు సక్రమంగా రావడం లేదని వివరాలు సేకరించారు. సెంటర్‌కు వచ్చే ప్రతిఒక్క వ్యాధిగ్రస్తుడికి సరిపడ మందులు అందించాలని ఆదేశిం చారు. ఆరోగ్యశ్రీలో 10లక్షల పారాసిటమాల్ టాబ్లెట్స్ ఉన్నాయని సమా చార లోపంతో టాబ్లెట్స్ అందలేదని డీఎంహెచ్‌ఓ ఈ సందర్భంగా తెలి పారు. విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మందులు లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలని వెల్నెస్ సెంటర్ ఇన్చార్జి వివేకానందకు సూచించారు. అనంతరం అక్కడి నుంచే వెల్నెస్ సెంటర్ పర్యవేక్షించే ఈవోకు ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు ఆరా తీశారు. మందులు పరికరాలను సరిపడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో అవసరం

మొదటి పేజీ తరువాయి భాగం..

అవసరం అవుతాయని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చన్నారు. హెచ్.బి 1, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్య పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. న్యాయస్థానం ఆవరణలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం ఎంతో అవసరమని అదేవిధంగా న్యాయస్థానం ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలి పారు.ఇతర ఏఅవసరాలు ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని తెలియ జేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో కార్ పార్కింగ్ షెడ్లు నిర్మించుకునేందుకు అడిగిన వెంటనే రూ.5లక్షలు మంజూరు చేయడం, వైద్యచికిత్సా కేంద్రం ఏర్పాటు చేసి మంచి సీనియర్ వైద్యులు, సిబ్బందిని నియమించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్ పార్కింగ్ ప్రాంతంలో సి.సి. రోడ్డు వేసుకునేందుకు మరో 5 లక్షలు మంజూరు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ న్యాయమూర్తి రజనీ,ఇతర ప్రధాన న్యాయమూర్తులు కలార్చన, కవిత, శ్రీలత,బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ధృవపత్రాలతో ఆసుపత్రులు నడిపితే క్రిమినల్ కేసులు

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆసుపత్రులను తనే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేపడతానని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు చేపట్టనున్న ట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో 39 ఉన్న స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా అని, వీటిలో ప్రతీ నెల అన్ని కేంద్రాలు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరమని, రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ మిషన్ ఉన్న ఆసుపత్రులు ఏమైనాఉంటే ఇలాంటి వాటిపై కేసులు నమో దు చేయమని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రైవేటు ఆసుపత్రుల అనుమతుల జిల్లా కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పి రామే శ్వర్, డిఎంహెచ్‌ఓ స్వరాజ్యలక్ష్మి, ప్రైవేట్ ఆసుపత్రుల జిల్లా అధ్యక్షులు డాక్టర్ చెన్నయ్య, జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి,డిప్యూటీ డిఎంహెచ్‌ఓ వెంకటదాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదివేలలోపు ర్యాంకర్లకు జేపీఎన్ సీఈలో ఫ్రీ అడ్మిషన్

మొదటి పేజీ తరువాయి భాగం..

తీర్చిదిద్దుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులకు ఎప్సెట్‌లో లక్ష ర్యాంకు వరకు ఉచితంగా ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పయనీర్ కార్యక్రమంద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం శిక్షణా తరగ తులను మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆద్వర్యంలో ఇప్పించడం జరుగు తుందని ఎమ్మెల్యే చెప్పారు.గత విద్యా సంవత్సరం 114 మందికి ఎప్సెట్‌లో ఉత్తమ ర్యాంకులు వచ్చాయని, వారందరికీ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సుల్లో ఉచితంగా ప్రవేశం లభిస్తాయని, ఈ సంవత్సరం ఆ సంఖ్య రెండింతలు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనం తరం కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి మాట్లాడుతూగత విద్యా సంవత్సరం ఎమ్మెల్యే ఇచ్చిన స్ఫూర్తితోపనిచేసి మంచి ఫలితాలు సాధిం చామని, వారు విద్యార్థులకు ఇచ్చిన స్టడీ మెటీరియల్స్ చాలా అద్భుతంగా ఉన్నాయనిఅన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అలీమొద్దీన్, నగేష్, వెంకటప్ప, ఈశ్వర్ చంద్ర పాల్గొన్నారు.

## రైతులకు మళ్లీ బేడీలా..?

మొదటి పేజీ తరువాయి భాగం..

ఏర్పాటు చేయొద్దని పోరాటం చేసిన ఘటనలో 12మంది రైతులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 4న జైలుకెళ్లిన వీరికి 14 రోజుల తర్వాత కండీషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ వచ్చాక కూడా రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ నేతలు, ప్రజా సంఘాల నేతలు మండి పడుతున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడిన రైతుల చేతులకు సీఎం రేవంత్ బేడీలు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడుతున్నారు.

**అత్యంత దుర్మార్గమైన చర్య : కేటీఆర్**

జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరే కంగా పోరాడిన రైతుల చేతులకు సీఎం రేవంత్ బేడీలు వేయడం అత్యం త దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్స్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని తెలిపారు. అలం పూర్ కోర్టు వద్ద అన్నదాతలకు పోలీసులు సంకెళ్లు వేసిన సంఘటన ముఖ్యమంత్రి రాక్షస మనస్తత్వానికి పరాకాష్ట అన్నారు. పెద్ద ధన్వాడలో గత కొన్ని నెలలుగా ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అనేక గ్రామాల ప్రజలపై అక్రమ కేసులు పెట్టి వేధించడమే దారుణమైతే.. చివరికి దొంగలు, నేరస్తుల లాగా బేడీలు వేయడం క్షమించరాని నేరంగతంలో లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీని అడ్డుకున్నారనే కోపంతో గుండెపోటు వచ్చిన రైతుపై కనికరం కూడా లేకుండా బేడీలు వేసి, ఈ ముఖ్యమంత్రి మహాపాపాన్ని మూటగట్టుకున్నారని చెప్పారు. ఇప్పుడు పెద్ద ధన్వాడ రైతుల విషయంలో కూడా ఇంత నిరంకుశంగా వ్యవహరి స్తున్న రేవంత్‌రెడ్డికి అన్నదాతల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరిం చారు.ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతుంది కాబట్టి రేవంత్ వెంటనే రైతులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.